హర్ ఘర్ తిరంగా సంతకాల ఉద్యమం ప్రారంభం

విజయనగరం: హర్‌ఘర్ తిరంగా సంతకాల ఉద్యమం జిల్లాలో ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో భారీ ఎత్తున ప్రజలనుంచి సంతకాలను సేకరించాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. జిల్లా స్థాయిలోనే కాక మండల, గ్రామ, స్థాయిలో కూడా పెద్దఎత్తున సంతకాలను సేకరించేందుకు ప్రణాళికను రూపొందించారు. దీనికోసం ప్రత్యేక డిజైన్లతో ఫ్లెక్సీ బోర్డులను రూపొందించారు. ఈ బోర్డులపై జైహింద్ అని లేదా, హర్ ఘర్ తిరంగా అని రాసి సంతకాలు చేయాల్సి ఉంటుంది. కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డులో విజయనగరం శాసనసభ్యులు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మురళీకృష్ణ, జోసెఫ్, ప్రమీలా గాంధీ, ఆర్‌డిఓలు ఎం.వి.సూర్యకళ, ఎ.సాయిశ్రీ, బి.శాంతి, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి సుధారాణి, సమాచార పౌర సంబంధాల శాఖ ఎడి డి.రమేష్, జిల్లా క్రీడాధికారి వెంకటేశ్వరరావు తదితరులు జైహింద్ అని రాసి, సంతకాలు చేశారు.

పోలీసుశాఖ ప్రతిష్ట పెంచేవిధంగా వ్యవహరించాలి

విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టీ సిబ్బందికి సూచన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విశాఖపట్నం రేంజ్ డిఐజి గా బాధ్యతలు చేపట్టిన తరువాత గోపీనాథ్ జట్టీ జిల్లాకు విచ్చేశారు ఎస్పీ వకుల్ జిందల్, 5వ బెటాలియన్ కమాండెంట్ మల్లికా గార్గ్, ఇతర పోలీసు అధికారులు డిఐజి గోపీనాథ్ జట్టీకి పుష్ప గుచ్ఛాలను అందజేసి, సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం, డిఐజీ గోపీనాథ్ జట్టీ జిల్లాలో పని చేస్తున్న పోలీసు అధికారులతో సమావేశమై, పోలీసుశాఖ ప్రతిష్టను పెంచేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది వ్యవహరించాల్సిన తీరు, నిర్వహించాల్సిన విధులు పట్ల దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టీ మాట్లాడుతూ-హోం గార్డు నుండి ఐపిఎస్ అధికారుల వరకు ఎంతో శ్రమించి, పోలీసుశాఖ ప్రతిష్టను ఇనుమటింపజేసి, దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి పేరును తీసుకొని వచ్చారని, ఆ ప్రతిష్టను మరింతగా పెంచేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. పోలీసు స్టేషనుకు న్యాయం కోసం వచ్చే నిరుపేదలు, మహిళలు, వృద్ధులపట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, వారికి అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను శ్రద్ధతో విని, న్యాయం చేసేందుకు చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది వ్యవహార తీరులో మార్పులు చేసుకోవాలని, ఫిర్యాదు చేసేందుకు వచ్చే వారి పట్ల సాను కూల దృక్పధంతో వ్యవహరించాలన్నారు. పోలీసు వ్యవస్థలో మార్పులు వచ్చినప్పటికీ నేరాల నియంత్రణలో గతంలో అవలంభించిన బేసిక్ పోలీసింగును మరిచిపోవద్దని, గ్రామ సందర్శనలు, పెట్రోలింగు, రాత్రిబీట్లు, పగలు బీట్లు చేయాలని, బేసిక్ పోలీసింగు చేయడం వలన ప్రజలకు మేలు జరుగుతుందని, నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. కొత్త తరహాలో నమోదవుతున్న డ్రగ్స్, సైబరు నేరాలను దర్యాప్తు చేసేందుకు అవసరమైన మెళుకవులను పోలీసు అధికారులు అందిపుచ్చుకోవాలన్నారు. అందుకు సుప్రీం, హైకోర్టు వెలువరించిన తీర్పులను పరిశీలన చేసుకోవాలని, న్యాయ నిపుణుల సలహా లను తీసుకుంటూ, ఐ.టి. చట్టం, స్పెషల్ అండ్ లోకల్ చట్టాల పట్ల అవగాహన పెంచుకోవా లన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టి, వ్యక్తుల మనోభావాలను కించ పరుస్తూ, వ్యక్తిత్వ హననంకు పాల్పడుతున్న వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను డిఐజి ఆదేశించారు. ప్రజలకు మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను వివరించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

పోలీసు విధులను సమర్ధ వంతంగా నిర్వహించే అధికారులను గుర్తించి, వారిని ప్రోత్సహిస్తామని, తప్పు చేసే అధికారులు, సిబ్బందిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమన్నారు. ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - జిల్లాలో నమోదవుతున్న నేరాల తీరును, శాంతిభద్రతల అంశాలను, వాటి పరిరక్షణకు జిల్లా పోలీసుశాఖ చేపడుతున్న చర్యలను డిఐజికి వివరించారు. ఆకస్మికంగా, వేరువేరు చోట్ల, వేరువేరు సమయాల్లో డైనమిక్ వాహన తనిఖీలను చేపడుతున్నట్లుగా వివరించారు. సమావేశంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, ఎఆర్ అదనపు ఎస్పీ ఎం.ఎం.సోల్మన్, విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, చీపురుపల్లి డిఎస్పీ ఎ.ఎస్.చక్రవర్తి, డిటిసి డిఎస్పీ ఎం.వీరకుమార్, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, న్యాయ సలహాదారులు వై. పరశురాం, పలువురు సిఐలు, ఎస్ఐలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

జేసీగా సేతు మాధవన్

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఎస్.సేతు మాధవన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ జాయింట్ కలెక్టర్ గా పనిచేసిన కె.కార్తీక్ నెల్లూరు జెసిగా బదిలీపై వెళ్లారు. సేతుమాధవన్ పార్వతీపురం ఐటిడిఏ పిఓగా పనిచేస్తూ, జిల్లాకు బదిలీపై వచ్చారు. తమిళనాడులోని కృష్ణగిరి జిల్లా కందికుప్పం గ్రామానికి చెందిన సేతుమాధవన్ సివిల్ ఇంజనీరింగ్ చదివి, 2021లో సివిల్స్‌కు ఎంపికయ్యారు. శిక్షణానంతరం ప్రకాశం జిల్లాలో ట్రైనీ కలెక్టర్‌గా శిక్షణ పొందారు. ఆ తరువాత మార్కాపురం సబ్ కలెక్టర్‌గా, ఎంఎస్‌ఎంఈ శాఖలో సిఈఓగా పనిచేశారు. అక్కడినుంచి నెల్లూరు జెసిగా పనిచేసి, కొద్దిరోజుల క్రితమే పార్వతీపురం ఐటిడిఏ పిఓగా బదిలీపై వచ్చారు. ఆయన భార్య శోభిక ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లా జేసీ గా పనిచేస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన మాధవన్‌కు డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, ఆర్‌డిఓలు ఎంవి సూర్యకళ, ఎ.సాయిశ్రీ, బి.శాంతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు, తాశిల్దార్లు, రెవెన్యూ అసోసియేషన్ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి, పుష్పగుచ్ఛాలను అందించారు. సేతు మాధవన్ జెసిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, వివిధ అంశాలపై చర్చించారు.

500 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ...

విశాలాంధ్ర-చీపురుపల్లి : బ్రిటీష్ వలసవాద సామ్రాజ్యం నుండి విముక్తి పొంది భారతదేశం ప్రజలను 78వ స్వాతంత్రం వేడుకలలోకి ఘన స్వాగతం పలుకుతూ ఈరోజు భారతి జనతా పార్టీ చీపురుపల్లి నియోజకవర్గం కో కన్వినర్ మన్నెపూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చీపురుపల్లి గాంధి బొమ్మ నుండి కాంప్లెక్స్ వరకు విద్యార్థులతో కలిసి 500 అడుగుల జాతీయ పతాక ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒరిగంటి మాధవ్ రావు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను అర్పించిన మన స్వాతంత్ర నాయకులకు నివాళులర్పిస్తూ గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి రాజేష్ వర్మ, నెల్లిమర్ల నియోజకవర్గం కన్వినర్ బుర్లే శ్రీధర్,జనసేన చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జి విసినిగిరి శ్రీనివాస్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజాన రమణ, సరిది దుర్గా ప్రసాద్, మజ్జి రమేష్ జనసేన నాయుకులు కోట్ల కృష్ణ, ఎచర్ల లక్షమునాయుడు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రతి ఇంటిపై స్వతంత్ర జెండా ఎగరాలి

శృంగవరపుకోట: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా దేశంలో ఉన్న ప్రతి ఇనిస్ట్యూట్, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఎస్.కోట పట్టణంలో ఉన్న పోస్టాఫీస్ లో పోస్ట్ మాస్టర్ హర్ష వద్ద నుంచి పార్టీ సీనియర్ నాయకులు ఎస్.కోట శక్తి కేంద్ర నుండి దొడ్డి సూర్యారావు పాతిక జెండాలు కొనుగోలు చేయడం జరిగినది జాతీయ జెండాను 25 రూపాయలకే ఎస్ కోట పోస్ట్ ఆఫీస్ లో అమ్మడం జరుగుతుంది కావున ప్రతి ఒక్కరు రేపు జాతీయ జెండాను కొనుగోలు చేసి తమ ఇంటిపై కట్టి దేశభక్తిని జాతీయ భావాన్ని పెంపొందించాలని మీడియా ముఖంగా కోరారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఎన్ అచ్చిబాబు ఎం అప్పారావు మొదలగువారు పాల్గొన్నారు అని మీడియా ప్రతినిధులకు డి సూర్యారావు తెలియజేయుచున్నారు.

సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో హర్ ఘర్ తిరంగా...

విజయనగరం టౌన్ : తోటపాలెం లో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం ఎన్‌సిసి విభాగం ఆధ్వర్యంలో హర్ ఘడ్ తిరంగ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు మొట్టమొదటిగా జాతీయ జెండాను కళాశాలలో కట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయ జెండా ను తమ ఇండ్ల పై కట్టుకోవాలి అనే అవగాహన కల్పిస్తూ జాతీయ జెండాను ఎలా కట్టాలి, జెండా యొక్క విశిష్టత ప్రజలు తెలుసుకొని దేశ భక్తి భావన పెంపొందించుకుని ప్రతి ఒక్క పౌరుడు చాల భాధ్యత గా దేశ అభివృద్ధి పట్ల ఉండాలన్నారు. ఎన్‌సిసి కెడేట్స్ భారత్ మాతా కు జై అని నినాదం చేసుకుంటూ పట్టణం లో సుమారు 200 ఇళ్లకు, షాపు లకు జాతీయ జెండాను కట్టారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం సత్య వేణి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

జామిలో ఘనంగా హర్‌ఘర్ తిరంగా ర్యాలీ

జామి: బీజెపీ ఆధ్వర్యంలో బుధవారం జామి మం డల కేంద్రంలో హర్‌ఘర్ తిరంగా ర్యాలీ విజయ వంతం అయింది. మండల బీజేపీ అధ్యక్షురాలు రాయవరపు ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నుంచి వందలాదిమంది విద్యార్థులు, మండలం లోని వివిద రాజకీయ పార్టీల ప్రముఖులు, యువత ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలతో నినాదాలు చేసుకుని విద్యార్థులంతా కలిస స్థానిక తమశీల్దార్ కార్యాలయం వరకు చేరుకున్నారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అసందర్భంగా ఆదిలక్ష్మి మాట్లాడుతూ బ్రిటీష్ పరిపాలననుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న నేపధ్యంలో ప్రధాని పిలుపు మేరకు త్రివర్ణ పతాక ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి, టీడీపీ నేత బండారుపెదబాబు, విజినిగిరి సర్పంచ్ వైసీపీ నేత కిలారి సూర్యారావుతో పాటు బీజేపీ నేతలు పి. భాస్కరరావు, ప్రసాద్, కాపుగంటి వెంకటేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

150 అడుగుల జాతీయ జండాతో ర్యాలీ...

బొబ్బిలి: దేశ ప్రజలకు స్ఫూర్తిని, గుర్తింపును ఇచ్చేది జాతీయ జండానేనని ప్రతి వారు జాతీయ జండాను గౌరవించాల్సిన బాధ్యత వున్నదని బొబ్బిలి అర్‌డిఓ సాయిశ్రీ అన్నారు. బుధవారం కారుణ్య ఫౌండేషన్, రోటరీ క్లబ్ సంయుక్త నిర్వహణలో ఆ సంస్థల చైర్మన్ జె సి రాజు ఆధ్వర్యంలో స్వాతంత్రస్ఫూర్తిని చాటేలా 150 అడుగుల జాతీయ జండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ తిరంగా ర్యాలీ ని రెవెన్యూ డివిజనల్ అధికారి ఆ సాయి శ్రీ, మున్సిపల్ కమిషనర్ రామ లక్ష్మీ టిడిపి ఫ్లోర్ లీడర్ జి శ్రీనివాస రావు, ఉద్యోగ, పింఛను దారుల రాష్ట్ర నాయకులు రౌతు రామమూర్తి అధితులుగా పాల్గొని జండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. కమిషనర్ రామలక్ష్మీ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో జాతీయ జండాను ఉండాలని అది ఐక్యతను దేశభక్తిని పెంపొందిస్తుందని అన్నారు. రౌతు రామ్మూర్తి, జి శ్రీనివాసరావు, కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ నిర్వహించగా క్లబ్ అధ్యక్షులు ఎస్ శ్రీనివాసన్ కె రామకృష్ణ ,ఎస్ ఐ శ్రీ హరి, ఏ ఎస్ ఐ ఆదిత్య, త్రినాధ, సాయి కిరణ్ యాదవ్, అనిల్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళ ఆమరణ నిరాహార దీక్షపై పట్టించుకోరా ? : ఏఐటీయూసీ

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : పట్టణంలో అయ్యప్ప నగర్ లో స్వాతి అనే ఒక దళిత మహిళ గత మూడు రోజులుగా ఆమరణ నిరా హార దీక్షచేస్తున్నా... పభుత్వ యం త్రాంగం పట్టించుకోకపోవడంపై అని. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా మహిళా సమైక్య సహాయ కార్యదర్శి కే స్రవంతి ధ్వజమెత్తారు. అయ్యప్ప నగర్ లో నిరసన దీక్ష చేస్తున్న ఆమెకు మద్దతుగా అక్కడకి మహిళా సంఘాలు, దళిత సంఘాలు చేరుకొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ ఆమరణ దీక్ష చేస్తున్న మహిళ కోసం జిల్లా యంత్రాంగం ఏమీ పట్టనట్టు ఉందని మండిపడ్డారు. స్వాతంత్రం వచ్చి రేపటికి 78 సంవత్సరాలు కానందని రాజ్యాంగంలో మహిళలకు అనుచిత స్థానం కల్పించిన హక్కులు ఎక్కడ న్నారు. ఈ దేశంలో మహిళలకు ఎలాంటి న్యాయం జరగడం లేదని అన్యాయం అని ప్రశ్నించినందుకు ఆమె జీవనభృతి మీద దెబ్బ తీయడం ఎంతవరకు న్యాయమని అధికారులు ఆలోచించాలన్నారు. సొంతం గా వ్యాపారం పెట్టుకుంటే ప్రభుత్వం అన్నీ విధాలుగా ఆదుకుంటుందని, బ్యాంకు రుణాలు ఇస్తుందని ప్రభుత్వం ఒక పక్క ప్రచారం చేస్తుంటే, సహాయం చేయక పోగా ఉన్న వ్యాపారం చెడగొట్టి 10 మంది బతుకు తెరువు కల్పిస్తున్న ఆడ పిల్ల జీవన భృతి మీద దెబ్బ తీయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పాలకులు మారినా పాలన మాత్రం అలానే ఉంది అనడానికి ఇదొక చిన్న ఉదాహరణ అన్నారు. ఎలాంటి విచారణ లేకుండా కరెంట్ ఎందుకు తీశారన్న విషయం అధికారులు తెలపాలన్నారు.ఎవరి ఒత్తిడిమేరకు ఇలా అధికారులు వ్యవహరిస్తున్నారో తెలియటం లేదన్నారు. కార్యక్రమంలో పాండ్రంగి వెంకట రమణ, గంటానా అప్పారావు, రామకృష్ణ లక్ష్మి, జయలక్ష్మి, అనిషా పాల్గొన్నారు..

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్

విశాలాంధ్ర-విజయనగరం: పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో గురువారం నిర్వహించే 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ ఆదేశించారు. పెరేడ్ గ్రౌండ్లో వేడుకలకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన బుధవారం సాయంత్రం పరిశీలించారు. కార్యక్రమం నిర్వహణ పైనా, అతిథులు, అధికారులు, పాత్రికేయులు, సందర్శకుల కోసం చేస్తున్న ఏర్పాట్లపై సమీక్షించారు. పలు సూచనలు చేశారు. ఎవరికీ ఎటువంటి ఇబ్బంది రాకుండా ప్రణాళికా బద్ధంగా వేడుకలను నిర్వహించాలని ఆదేశించారు. డిఆర్వో ఎస్.డి. అనిత, ఆర్డీవో ఎం.వి.సూర్యకళ, ఎస్.డి.సీలు మురళీకృష్ణ, జోసెఫ్, తహసీల్దార్ కూర్మనాథరావు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో విద్యుత్ దీపాలంకరణతో కలెక్టరేట్ కార్యాలయం

కన్నుల పండువగా పంద్రా ఆగస్టు పరేడ్ నిర్వహించాలి

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణలో భాగంగా విజయ నగరం పోలీసు పరేడ్ గ్రౌండులో ఆగస్టు15న నిర్వహించే సాయుధ పోలీసులు పరేడ్ రిహార్సల్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ బుధవారం పర్యవేక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గత రెండు రోజులుగా పోలీసు పరేడ్ గ్రౌండులో సాయుధ పోలీసులు పరేడ్ ప్రాక్టీసు చేపట్టారు. ఈ పరేడ్ ప్రాక్టీసును పరిశీలించి, అధికారులకు తగిన సూచనలు ఇచ్చేందుకుగాను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పరేడ్ గ్రౌండులో నిర్వహించే పరేడ్ ప్రాక్టీసుకు హాజరై, సాయుధ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి, పరేడ్ నిర్వహణ తీరును పరిశీలించారు. ముందుగా జిల్లా ఎస్పీ జాతీయ జెండాను ఎగురవేసి, పోలీసు వాహనంలో పరేడ్ పరిశీలనకు వెళ్ళి, సాయుధ పోలీసుల పరేడ్ ప్రాక్టీసు తీరును నిశితంగా పరిశీలించారు. కవాతు నిర్వహణలో అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ కొన్ని సూచనలు చేసారు. ఆగస్టు 15న నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మరింత ఉత్సాహంగా, కన్నుల పండుగగా కవాతు ప్రదర్శన చేయాలన్నారు. ప్రజల్లోను, యువత, విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావం మిన్నంటే విధంగా వేడుకల నిర్వహణ ఉండాలన్నారు. ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రి ముఖ్య అతిధిగా హాజరుకానున్న నేపథ్యంలో పరేడ్ గ్రౌండు వద్ద భద్రత ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్య అథిదులు, ప్రజల వాహనాలను వేరువేరుగా పార్కింగు చేసుకొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వేడుకలను చూసేందుకు విచ్చేసే ప్రజలను, యువత, విద్యార్థులను కుణ్ణంగా తనిఖీలు చేసిన తరువాతనే పరేడ్ గ్రౌండులోకి అనుమతించాలన్నారు. పరేడ్ గ్రౌండులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు రెవెన్యూ అధికారులు, ఇతరశాఖల సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ పతాక ఆవిష్కరణ, పోలీసు కవాతు, శకటాల ప్రదర్శన, తదితర వేడుకలకు విచ్చేయుచున్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజలకు కల్పించాల్సిన భద్రత సౌకర్యాలను సమీక్షించి, ఎవరికీ, ఎక్కడాఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, ఎఆర్ అదనపు ఎస్పీ ఎం.ఎం. సోల్మన్, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, ఎస్బీ సిఐలు కే.కే.వి.విజయనాథ్, ఈ.నర్సింహమూర్తి, రిజర్వు ఇన్స్పెక్టర్లు ఎన్. గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.భగవాన్, ఆర్.ఎస్.ఐలు, సాయుధ పోలీసులు పాల్గొన్నారు.

డ్రమ్ సీడర్ తో రైతుకు మేలు

విశాలాంధ్ర- శృంగవరపుకోట: ఎస్ కోట మండలం పెద్ద కండేపల్లి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కేరవీంద్ర ఆధ్వర్యం లో స్థానిక రైతు తాను వరకు బంగారునాయుడు పొలంలో డ్రం శ్రీధర్ ద్వారా మూడు ఎకరాల విస్తీర్ణంలో వరి విత్తనాలు వేయడం జరిగింది ఈ పద్ధతిలో విత్తనాలు వేసుకోవడం ద్వారా సాధారణ పద్ధతిలో మూడు ఎకరాలకు 90 కిలోల విత్తనాలు అవసరమైతే ఈ విధంగా మూడు ఎకరాలకు 30 కిలోల విత్తనాలు సరిపోతాయి అని తెలియజేశారు దీని వల్ల రూ.2వేలు పొదుపు అవుతుందని ఉడుపులకు మరియు ఆకు తీయుటకు సాధారణ పద్ధతిలో సుమారు 30 వేలు ఖర్చు అవుతుందని డ్రం సీడర్ పద్ధతి వల్ల దీనికి గాను వేయి రూపాయలు ఖర్చు అయిందని దీనివల్ల రైతుకు సుమారుగా 40 వేల రూపాయల వరకు ఖర్చులు ఆదాముతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కే తేజ మరియు రైతులు పాల్గొన్నారు.

జెండా వందనానికి సన్నద్ధమవుతున్న అధికార కార్యాలయాలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎస్ కోట మండలంలో ఉన్న అన్ని కార్యాలయాలు ముస్తాబు హంగులతో తయారయ్యాయి భారతదేశంలో స్వతంత్ర దినోత్సవం అనేది ఒక పెద్ద పండగ జరుపుకునే విధానం 77 సంవత్సరాలుగా జరుపుకుంటున్నాం ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ కార్యాలయాల న్నింటిలో కూడా ఉదయం 9 గంటలకల్లా మూడు రంగుల మువ్వన్నెల జెండా ఎగరేగరుతుందని పలు కార్యాలయాల అధికారులు విశాలాంధ్ర పత్రికకు తెలియజేశారు.

కెజిబివి ఉపాధ్యాయులకు పౌరసత్కారం

విశాలాంధ్ర-జామి: మండలం లోని కుమరాంలో ఉన్న కస్తూరిభాగాంధీ బాలికా విద్యాలయంలో పని చేస్తున్న ఉపాధ్యాయులను జిల్లా పౌరవేదిక ఆధ్వర్యంలో బుధ వారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా జిల్లా పౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ కెజిబివిలో చదువుతున్న విద్యార్థినిలలో 5గురు విద్యార్థులు ట్రిపిల్ ఐటికి ఎంపికయ్యారన్నారు. వీరు నూజివీడు, శ్రీకాకుళం ట్రిపల్ ఐటిలలో సీట్లు సాదించారన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత స్థాయికి వచ్చేందుకు ఎంతగానో ఉపాధ్యాయులు కృషి చేసారని కొనియాడారు. ముందుగా కెజిబివి ప్రిన్సిపాల్ బలగా జ్యోతితోపాటు ఉపాధ్యాయులను దుశ్శాలువ కప్పి సత్కరించారు. ఈకార్యక్రమంలో పౌరవేదిక కార్యదర్శి జలంత్రి రామచంద్రరాజు, ఉపాధ్యక్షుడు పిడకల ప్రభాకరరావు,బైరాగి సత్యనారాయణ పాల్గొన్నారు.

స్కేటింగ్ లో ప్రతిభ చాటుతున్న అక్కా, తమ్ముడు

విశాలాంధ్ర-భోగాపురం : మండలానికి చెందిన అక్క, తమ్ముడు 2 వ ఇండియా స్కేట్ గేమ్స్ 2024 లో గోల్డ్ మెడల్స్ సాధించి సత్తా చాటారు. దల్లిపేట పంచాయతీ, బొల్లెంకుల పాలెం గ్రామానికి చెందిన కార్తీక శరణ్య(13) లోహిత్ రెడ్డి(8) ఇటీవల అగస్టు 7 నుండి 9 వరకు కోయంబత్తూర్ పొల్లాచి లో జరిగిన పోటీల్లో పాల్గొని ఆర్టిస్టిక్ స్కేటింగ్ విభాగాల్లో గోల్డ్ మెడల్స్ సాధించారు. ఇప్పటి వరకు జిల్లా,రాష్ట్ర, స్థాయిలో కార్తీక శరణ్య 42 పతకాలు, లోహిత్ రెడ్డి 18 పథకాలు గెలుపొందారు. కార్తీక శరణ్య విశాఖపట్నం, శ్రీ సత్యసాయి విద్యా విహార్ పాఠశాలలో 8వ తరగతి, లోహిత్ రెడ్డి లిటిల్ ఏంజిల్స్ పాఠశాలలో చదువుతున్నారు. స్కేటింగ్ పట్ల ఉన్నా ఆసక్తిని గుర్తించి వీరి తల్లి తండ్రులు అప్పన్నరెడ్డి, రత్నకుమారి ప్రోత్సహిస్తున్నారు. శివాజీపార్క్‌లో రింక్‌లో వారి ప్రోత్సాహంతో కోచ్‌లు సత్యనారాయణ, చిట్టిబాబు వద్ద నైపుణ్యాలు పెంచుకుంటున్నారు. వీరు మరింత ప్రతిభ కనపర్చి అంతర్జాతీయ పోటీల్లో భారత్ తరుపున పాల్గొని పథకాలు సాధించాలని ఆశిద్దాం.

పోలీసు అదుపులో గంజాయి నిందితుడు

విశాలాంధ్ర-రామభద్రపురం ఒడిస్సా నుంచి విశాఖపట్నం కేంద్రంగా గంజాయి స్కూటీపై తరలిస్తున్న ఒక వ్యక్తిని బుధవారము కొట్టక్కి చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీల్లో భాగంగా స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతను స్కూటీ మరియు లగేజ్ బ్యాగ్ ను తనిఖీ చేయగా సుమారు 20 కేజీల గంజాయి లభ్యమైనట్టు తెలుస్తుంది. నిందితుడిని స్థానిక పోలీస్ స్టేషన్లో గంజాయి ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారని విచారిస్తున్నారు. నిందితుడు పోలీసులకు పొంతన లేని సమాధానాలు చెప్తున్నట్టు సమాచారం. పూర్తి వివరాలు గురువారం తెలియపరుస్తామని స్థానిక పోలీసులు తెలిపారు.

సహారా ఇండియా డిపాజిట్ దారులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-బొబ్బిలి: సహారా ఖాతాదారులకు డిపాజిట్ సొమ్ము చెల్లిస్తామని చెప్పినప్పటికీ ఖాతాదారులు రావడం లేదని పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ అనడం అన్యాయమని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, సహారా బాధితుల పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ బి.లక్ష్మిదాసు, సీపీఎం జిల్లా నాయకులు ఎస్.గోపాలం అన్నారు. ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ వ్యాఖ్య లకు వ్యతిరేకంగా బుధవారం పట్టణంలోని సహారా ఏజెంట్లు, ఖాతాదారులు ర్యాలీ చేసి చర్చి సెంటర్లో మానవహారం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సహారా ఖాతాదారుల డిపాజిట్ సొమ్ము చెల్లించాలని కొన్నేళ్ల నుంచి పోరాటం చేస్తే డిపాజిట్ సొమ్ము చెల్లించకుండా కేంద్ర ప్రభుత్వం సహారా యాజమాన్యానికి కొమ్ము కాస్తుందన్నారు. ప్రజలను, సహారా ఖాతాదారులను పక్కదారి పట్టించేందుకు కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో తప్పుడు ప్రకటన చేసిందన్నారు. డిపాజిట్ సొమ్ము చెల్లిస్తామని చెప్పినప్పటికీ ఖాతాదారులు ముందుకు రావడం లేదని అనడం సరికాదన్నారు. డబ్బులు ఇస్తామంటే ఎందుకు ముందుకు రామని ఖాతాదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి ఖాతాదారులకు డిపాజిట్ సొమ్ము చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో సహారా బాధితుల పోరాట కమిటీ సభ్యులు కెఎల్ నాయుడు, ఏజెంట్లు, ఖాతాదారులు పాల్గొన్నారు.

పంచాయితీ విధులపై పూర్తి అవగాహన ఉండాలి

పంచాయతీరాజ్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణమోహన్

విశాలాంధ్ర-జామి: గ్రామపంచాయతీలో నిర్వహించే విధులు, పంచాయతీకి వచ్చే నిధులు, అభివృద్ధికి తగిన ప్రణాళిక తదితర అంశాలపై అటు సర్పంచులకు, ఇటు కార్యదర్శులకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఈ. కృష్ణమోహన్ తెలిపారు. గత మూడు రోజులుగా మండల కేంద్రమైన జామి లోని ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న పంచాయతీ సర్పంచులు, కార్యదర్శుల శిక్షణ సదస్సులను ఆయన బుధవారం తనిఖీ చేశారు. ముందుగా సమావేశంలో గత రెండు రోజులుగా నేర్చుకున్న అంశాలపై సర్పంచులను, కార్యదర్శులను నేరుగా ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. అలాగే సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై సర్పంచులకు ఉన్న అవగాహనపై పరిశీలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి తగిన ప్రణాళిక రూపొందించు కోవడమే కాక నిధులను సక్రమంగా వినియోగించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పంచా యతీల అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జ్ ఎంపీడీవో నరసింహులు, ఈవోపిఆర్‌డి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-విజయ నగరం టౌన్ : హర్ ఘర్ తీరంగా భాగం గా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలి బీజేవై ఎం రాష్ట్రకార్యవర్గ సభ్యులు రాజాన రమణ అన్నారు. భారత్ మాతాకీ జై, వందేమాతరం అంటూ నినాదాలతో తిరంగా ర్యాలీ భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం విజయనగరం ఆధ్వర్యంలో స్థానిక శ్రీనివాస జూనియర్ కళాశాల నుండి తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి ఇంటి మీద జెండా ఎగురవేయాలన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రాజేష్ వర్మ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజాన రమణ తదితరులు మాట్లాడారు. కార్యక్ర మంలో బిజెపి జిల్లా నాయకులు కళాశాలవిద్యార్థులు పాల్గొన్నారు.

అవయవదానం మహాదానం..

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: అవయవదానం మహాదానమని ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ముర్రు జయచంద్రనా యుడు అన్నారు. తిరుమల మెడికవర్ ఆస్పత్రిలో అవయవదానంపై బుధవారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరు అవయవదానం చేసి 8 మంది ప్రాణాలు కాపా డాలని అన్నారు. అవయవదానం పాఠశాల విద్యార్థుల నుంచి ప్రారంభం కావాలన్నారు. మానవ శరీరంలో కిడ్నీ, లివర్, గుండె, కళ్లు అతిప్రధానమైనవని అన్నారు. సందర్భంగా భర్తకి కిడ్నీ దానం చేసిన నజిమా బేగంను సన్మానించారు. కార్యక్రమంలో విశాఖపట్నం మెడికవర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ మోహన్ మహరాజ్, తిరుమల మెడికవర్ ఆస్పత్రి ఎం.డి డాక్టర్ తిరుమల ప్రసాద్, ఆస్పత్రి సెంటర్ హెడ్ పద్మకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వన్ వే రూల్స్ పాటించని ఆర్టీసీ బస్సు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ నుండి ప్రకాశం మార్కెట్ శ్రీనివాస మహల్ మీదగా ఆర్టీసీ కాంప్లెక్స్ కు చేరుకోవడానికి వన్వే మార్గం ఉంది. అయితే సెలవు దినాలలో ఈ వన్‌వేని పాటించకపోవచ్చు కానీ శ్రావణమాసం పైగా స్వతంత్ర దినోత్సవ ముందు రోజు దేవి జంక్షన్ దగ్గర నుండి వన్ వే ట్రాఫిక్ జంక్షన్ వరకు విపరీతమైన ట్రాఫిక్ సమస్య ఉన్నా త్రీ వీలర్స్, లేక భారీ వాహనాలు వన్ వే ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాల్సిందే. ప్రైవేట్ వాహన వ్యక్తులు పాటించకపోతే పోలీసు వారు తగు చర్యలు తీసుకుంటారు మరి ప్రభుత్వ సంస్థ అయిన ఎపిఎస్ ఆర్టీసీ వాళ్ళు వన్ వే రూల్స్ ని పాటించకపోవడం విశేషం ఇకనైనా సంబంధిత ఏపీఎస్ఆర్టీసీ అధికారులు స్పందించి ట్రాఫిక్ రూల్స్ పాటించినటువంటి డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇస్తూ ట్రాఫిక్ రూల్స్ పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి అని ప్రజలు కోరుతున్నారు.

ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే అదితి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద రెండు నూతన ఆర్టీసీ సూపర్ లగ్జరీ, ఒక ఎక్స్‌ప్రెస్ బస్సులను విజయ నగరం నియోజకవర్గం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు బుధవారం ప్రారంభించారు,ఈ కొత్త బస్సులు విజయనగరం నుంచి విజయవాడ మధ్య, ఎక్స్‌ప్రెస్ బస్సు వైజాగ్ నాన్ స్టాప్ తిరుగుతాయని ప్రజా రవాణా అధికారి అప్పలనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికే గతంలో రెండు కొత్త బస్సులను ప్రయాణికుల కోసం ఏర్పాటు జరిగిందని రానున్న కాలంలో బస్సుల సంఖ్య పెంచేందుకు ప్రయత్నం చేయాలన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసేటప్పుడు ప్రయాణి కొరకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు, సూపర్ వైజర్స్ యూనియన్ ప్రతినిధులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ఎమ్మెల్యే లోకం నాగమాధవి వెల్లడించారు. నెల్లిమర్ల మండలం పెద బూరాడపేట మండల ప్రజాపరిషత్ పాఠశాలలో బుధవారం మొక్కలు నాటారు. డిప్యూటీ సిఎం కొణెదల పవన్ కల్యాణ్ స్ఫూర్తితో ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటి పర్యా వరణాన్ని పరిరక్షిస్తున్నట్లు చెప్పారు. మొక్కలు విరివిగా నాటితే వర్షాలు సమృద్ధిగా పడి పంటలు పండుతాయని చెప్పారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రవ్వానాని, యడ్ల గోవిందరావు, ఎంఎం నాయుడు, మొయిద లక్ష్మణరావు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి వెల్లడించారు. చిరంజీవి జన్మదినోత్సవ వారోత్సవాల్లో భాగంగా నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేటలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. రాజు సాయి బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో న్యూ లైఫ్ బెడ్ బ్యాంకు రక్తసేకరణ చేసింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ బంగారు సరోజిని, చందక రామదాసు, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, జనసేన నాయకులు అంబళ్ల అప్పలనాయుడు, నల్లి శేఖర్ పాండ్రింకి సత్యనారాయణ, ఎంఎం నాయుడు, రవ్వానాని తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల ఎంపీడీఓగా గిరిబాల బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల ఎంపీడీఓగా గిరిబాల బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీఓ రామారావు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ గిరిబాలకి కార్యదర్శులు దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శులు యర్రా రమణ, విశ్వనాథం కిరణ్ కుమార్, యడ్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి జనసైనికుల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో కాలంరాజుపేట గ్రామానికి చెందిన, జనసేన పార్టీ కార్యకర్త ముంగి రాంబాబు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు, విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, మండల అధ్యక్షులు మరడాన రవి మండల నాయకులు బుధవారం రాంబాబు కుటుంబానికి పరామర్శించారు, ఈ సందర్భంగా రూ.10 వేలుఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు అందజేశారు, భవిష్యత్తులో పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చందాక ఉమా మహేష్ రాజు, అబోతుల రాజేష్, కొరగంజి సాయి, రాంబాబు, కొయ్యన నవీన్, సరేపాక పవన్, రాజు, కాలంరాజు పేట నాయకులు పాల్గొన్నారు.

తాటిపూడికి అప్పారావు పేరు తొలగింపు అన్యాయం

విశాలాంధ్ర-జామి: ఆరుదశాబ్దాల క్రితం తాటిపూడి రిజర్వాయర్ కోసం దాదాపు రెండు నెలలుపాటు నిరాహార దీక్ష చేసి, మార్జిన్ మనీ నిమిత్తం ఊరూరా చందాలు వసూలు చేసి నిర్మించిన విషయంలో స్వాతంత్ర్య సమరయోదుడు గొర్రిపాటి బుచ్చిఅప్పారావు చేసిన కృషి నేటికీ ఈప్రాంత ప్రజలు, ముఖ్యంగా రైతాంగం మరిచిపోలేరని రైతు నాయకుడు, వైసీపీ యుజవన విభాగం నేత కరక దశరథ్ అన్నారు. అటువంటి మహనీయుని పేరుని తాటిపూడి రిజర్వాయర్‌కు పెట్టడం ఈ ప్రాంత రైతాంగం ఎంతో ఆనందం చెందిందని అన్నారు. కానీ గత ప్రభుత్వంపై కక్ష్యతో ప్రస్తుత ప్రభుత్వం తాటిపూడి రిజర్వాయర్‌కు జిబి అప్పారావు పేరును తొలగించడం అత్యంత దారుణమన్నారు. రిజర్వాయర్‌కు పేరును తొలగిస్తూ జీవో నెం. 38ను విడుదల చేయడంపై రైతులు తీవ్రం ఆందోళన చెందుతున్నారన్నారు. జిబి అప్పారావు పేరు అనేది రాజకీయంగా పెట్టిన పేరు కాదని, ఈప్రాంత వారి డిమాండ్‌ను దృష్టి పెట్టుకుని గత ప్రభుత్వం రిజర్వాయర్‌కు ఆయన పేరు పెట్టిందని అన్నారు. కూటమి ప్రభుత్వం మరోసారి ఈపేరు మార్పుపై ఆలోచించాలని రైతులు కోరుతున్నారని తెలిపారు.

డెలివరీలు అధిక సంఖ్యలో చేయాలి

డిఎంహెచ్ఓ భాస్కరరావు

విశాలాంధ్ర-భోగాపురం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే డెలివరీలు అధిక సంఖ్యలో చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి భాస్కరరావు సిబ్బందిని ఆదేశించారు. మండలం లో పోలిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అయన బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. బి.సి.జి టీకాలు లక్ష్యము నెరవేర్చలన్నారు. టీకాలు కార్యక్రమాన్నిపరిశీలించారు. రోగులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. మలేరియా పరీక్షలు విధిగా చేయాలన్నారు. పి.హెచ్.సి.రికార్డులను పరిశీలిం చారు. అనంతరం పోలిపల్లి గ్రామ సచివాలయం వద్ద నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమాన్నిస్వయంగా పరిశీలించారు.ఈయన వెంట సి.ఎచ్.ఓ. చంద్రశేఖర్ రాజు,డాక్టర్ వెంకటేశ్, హెల్త్ ఎడ్యుకేటర్ అనిల్ కుమార్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందుతున్న పంపాన మౌనిక, బర్నికాన హారిక, విజయనగరం డిఎస్ఏ ఇండోర్ స్టేడియంలో ఈనెల 18 నుండి 21వ తేదీ వరకు జరిగిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్స్ మరియు సెలక్షన్స్ స్త్రీల విభాగంలో సింగిల్సు డబుల్స్ విభాగాలలో ఎంపికై ఈనెల 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు విజయనగరం డి ఎస్ ఏ ఇండోర్ స్టేడియంలో జరగబోవు రాష్ట్రస్థాయి ఉమెన్ పోటీలలో విజయనగరం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని అకాడమీ చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. వీరిని బుదవారం ఉదయం బొడ్డవర లో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ ఇందుకూరి రఘురాజు వీరికి అభినందనలు తెలియజేస్తూ రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని , జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. వీరిని ఎస్ కోట ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమిక్ చెందిన డాక్టర్ ఎస్ వి.సత్య శేఖర్, అట్లూరి శ్రీ వెంకట్రావు, ఆనల రమేష్ ,ఆనల మోహన్ కోచ్ మహమ్మద్ ఖలీ ఉల్లా , చీఫ్ కోచ్ పొట్నూరు శ్రీరాములు అభినందించారు.

ప్రతి ఒక్కరు ఇండ్ల పై మువ్వన్నెల జెండా ఎగురవేయాలి

మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు

విశాలాంధ్ర -బొబ్బిలి : 78వ స్వాతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక సంఘం చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ రావు , మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మీ ల ఆధ్వర్యంలో పురపాలక సంఘ మెప్మా రిసోర్స్ పర్సన్ లు మరియు సిబ్బందితో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పైపట్టణ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు, మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి లు మాట్లాడుతూ ప్రతి ఒక్క భారతీయ పౌరులు వారి ఇళ్లపై రేపు అనగా ఈనెల. 15 న మువ్వన్నెల జెండా ఎగురువేసి స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవాలని తెలియజేశారు.

సర్పంచులు సెక్రటరీలకు శిక్షణ పూర్తి

విశాలాంధ్ర-మెరకముడిదాం: సర్పంచులు పంచాయతీ సెక్రటరీల శిక్షణా కార్యక్ర మం బుధవారంతో పూర్తయింది. మండలంలో 29 సర్పంచులు కార్యదర్శులు విధులు బాధ్యతలు పరిపాలనలో తగు జాగ్రత్తలు తీసుకొని ప్రజలకు సేవలందించాలని ఎంపీడీవో పావని ఈ శిక్షణ కార్యక్రమంలో పేర్కొన్నారు. సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులతో పాటు హరితరాయబార్లు హరిత గాడ్లు కు ,మూడు రోజులు శిక్షణ ఇచ్చారు. సోమవారము నుండి బుధవారం వరకు మండల పరిషత్ కార్యాలయంలో ఈ శిక్షణ కార్యక్రమమును నిర్వహించారు. ఈ శిక్షణ లో విస్తరణ అధికారి పుష్పారావు, ట్రైనీ పిఎస్ లు సురేష్, గౌరీనాయుడు శిక్షణ ఇచ్చారు. మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్యంగా శానిటేషన్ సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్లు ఎస్ (డబ్ల్యూ పిసి)గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2024-2025, దీపాల నిర్వహణ (ఎల్ఇడి)వంటి మూడు అంశాల పై దృష్టి సాధించటం వాటి,నిర్వహణపై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయించిన లక్ష్యాల ప్రకారం 100రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలులో భాగమే ఈ శిక్షణ ప్రధాన ధ్యేయంగా వీటి నిర్వహణ కోసం పూర్తిగా వారు వీరికి శిక్షణా కార్యక్రమంలో అమలు తీరుతెన్నులు మీదను వివరించారు. అంతేకాకుండా పంచాయితీ నిధులు ఫ్రాడ్ చేసింది ఎంత తప్పో,ఖర్చు చేయకుండా నిధులను అకౌంట్లో వదిలిపెట్టడం అంతే తప్పు అని ఎంపీడీవో పావని సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు హెచ్చరించారు.29 పంచాయతీలు గాను కొన్ని కొన్ని పంచాయితీలు నుండి సర్పంచులు సెక్రటరీలు రెండు రోజులు శిక్షణ కి రావడం అనేది జరిగింది.మూడు జోరు సర్పంచులు ఎవరు రాలేదు కాని కొద్ది మంది సెక్రటరీలుతో తూతూ మంత్రంగా శిక్షణ పూర్తి చేశారు.

ఎంపీటీ సి సభ్యురాలు ఆకస్మిక మృతి

విశాలాంధ్ర-గంట్యాడ : గంట్యాడ మండలం తాటిపూడి ఎంపీటీసీ సెగ్మెంట్లో మధు పాడ ఎంపీటీసీ సభ్యురాలు గొర్లె చిన్నమ్మి మంగళవారము అనారోగ్యంతో మృతిచెందారు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

విశాలాంధ్ర-వంగర : ప్రతి సంవత్సరం ఆగస్టు 15 న అంతటా మతపరంగా జరుపుకునే భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం జాతీయ రోజుల జాబితాలో విపరీతమైన స్థానాన్ని కలిగి ఉంది. ఎందుకంటే ఇది ప్రతి భారతీయుడికి కొత్త ప్రారంభం, శకం ప్రారంభం గురించి గుర్తుచేస్తుంది. 200సంవత్సరాలకు పైగా బ్రిటిష్ వలసవాదం బారి నుండి విముక్తి పొందడం. 1947 ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ వలసవాదం నుండి స్వతంత్రంగా ప్రకటించబడింది.